01ATP17_01ATP17.qxd 17-03-2023 PM 10:53 Page 1

అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
శనివారం 18 మార్చి 2023 పేజీలు : 04

# సత్యసాయి జిల్లాలోకి అడుగిడిన నారా వారసుని యువగళం పాదయాత్ర

**- అపూర్వ స్వాగతం పలికిన అనంతపురం, సత్యసాయి జిల్లా టిడిపి అధినాయకులు - తనకల్లు మండలం చీకటి మానిపల్లిలో బస చేసిన లోకేష్**





లోకేష్‌కు స్వాగతం పలుకుతున్న పరిటాల, కందికుంట, అత్తారులు ,పాదయాత్రలో లోకేష్‌తో మమేకమైన టీడీపీ నాయకులు, ప్రజలు



యువగళం పాదయాత్రలో ప్రజలతో మమేకమైన లోకేష్

**కదిరి, మార్చి 17 ప్రభాతవార్త**
తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం పాదయాత్ర శుక్రవారం సత్యసాయి జిల్లాలోకి అడుగు పెట్టింది. ఇందులో భాగంగా నారా లోకేష్‌కు అనంతపురం, సత్యసాయి జిల్లాలకు చెందిన టిడిపి అధినాయకులు అపూర్వ స్వాగతం పలికారు. మొలకల చెరువు నుంచి లోకేష్ అన్నమయ్య జిల్లాలో పాదయాత్ర ముగించుకుని సత్యసాయి జిల్లాలోకి అడుగు పెడుతూనే సత్యసాయి, అనంతపురం జిల్లాలకు చెందిన మాజీ ఎమ్మెల్యేలు అత్తారు చాంద్‌బాషా, కందికుంట వెంకట ప్రసాద్, మాజీ మంత్రులు అమర్‌నాథ్‌రెడ్డి, పరిటాల సునీత, కొల్లు రవీంద్ర, కంబలపల్లి ఇన్‌చార్జ్ శంకర్, మాజీ ఎంపి నిమ్మల కిష్టప్ప, పరిటాల శ్రీరామ్, రాష్ట్ర మహిళా నాయకురాళ్లు సవితమ్మ, హిందూపురం టిడిపి ఇన్‌ఆచర్జ్ అంబికా లక్ష్మీనారాయణలు పలు నియోజకవర్గాల నుంచి వచ్చిన టీడీపీ నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకురాళ్లు, టిడిపి శ్రేణులు పెద్ద ఎత్తున లోకేష్‌కు ఘన స్వాగతం పలికారు. లోకేష్ పాదయాత్ర చేస్తున్న సమయంలో పూల వర్షంతోపాటు తెలుగు యువత నాయకులు బాణా సంచాలు కాల్చుతూ లోకేష్ వెంట నడుచుకుంటూ వెళ్లారు. ఎక్కడ చూసినా యువగళం పాదయాత్ర పైనే చర్చ జరిగింది. మరీ ముఖ్యంగా యువగళం పాదయాత్ర టీడీపీ శ్రేణుల్లో సరికొత్త జోష్ నింపినట్లు పలువురు టిడిపి అధినాయకులు పేర్కొంటున్నారు. టిడిపి నాయకులు, అభిమానుల మధ్య లోకేష్ తనకల్లు మండలం చీకటి మానెంపల్లిలో ఏర్పాటు చేసిన విడిది కేంద్రానికి వెళ్లారు. శనివారం నుంచి యువగళం పాదయాత్ర యదావిధిగా కొనసాగుతుందని ఇన్‌చార్జ్ అమర్‌నాథ్‌రెడ్డి తెలిపారు.

## గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో
# హోరా హోరీ

**- వైసిపి, టీడీపీ మధ్య నువ్వా.. నేనా..**
**- 8 రౌండ్లకు ఆధిక్యతలో వైసీపీ అభ్యర్థి వెన్నపూస రవీంద్రారెడ్డి**




**అనంతపురం, మార్చి 17 ప్రభాతవార్త బ్యూరో**
పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల శాసనమండలి ఎన్నికల్లో ఓట్ల లెక్కింపు ఫలితాలు ఉత్కంఠ భరితంగా సాగుతున్నాయి. వైసీపీ అభ్యర్తి వెన్నపూస రవీంద్రారెడ్డి, టిడిపి అభ్యర్థి భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి మధ్య నువ్వా.. నేనా అన్న రీతిలో ఓట్లు వస్తున్నాయి. మొదటి నుంచి ప్రతి రౌండ్‌లోనూ వైసీపీ అభ్యర్థి ఆధిక్యత కనబరుస్తూ వస్తున్నారు. అదే సమయంలో టిడిపి అభ్యర్థి కూడా నువ్వా నేనా అన్న రీతిలో పోటీ పడినట్లు వెనకనే వస్తున్నారు. ఓట్ల లెక్కింపు పూర్తి అయ్యే సమయానికి వీరిద్దరిలో ఎవరైనా గెలిచే అవకాశం ఉంది. రెండో ప్రాధాన్యత ఓట్లు వస్తే టిడిపి అభ్యర్థి పరిస్థితి మెరుగయ్యే అవకాశం ఉందని టిడిపి వర్గాలు చెబుతున్నారు. శుక్రవారం రాత్రి 8:00 సమయానికి వచ్చిన తొలివిడత ఓట్ల లెక్కింపులో భాగంగా 8వ రౌండ్ పూర్తి అయ్యే సమయానికి వైసీపీ అభ్యర్థి వెన్నపూస రవీంద్రరెడ్డికి 74,678 ఓట్లు రాగా, టిడిపి అభ్యర్థి భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డికి 73,229 ఓట్లు వచ్చాయి. పిడిఎఫ్ అభ్యర్థి పోతుల నాగరాజుకు 15,254 ఓట్లు వచ్చాయి. బిజెపి అభ్యర్థి నగరూరు రాఘవేంద్రకు 5,933 ఓట్లు వచ్చాయి. ఇండిపెండెంట్ అభ్యర్థి కమ్మూరు నాగరాజుకు 1282 ఓట్లు వచ్చాయి. బి.పవన్‌కుమార్‌కు 597 ఓట్లు, కురుబ మల్లికార్జునకు 196, బోరంపల్లి ఆంజినేయులు 135 ఓట్లు, ఆవుల అయ్యా స్వామికి 144 ఓట్లు, మునీర్‌కు 201, అమృత్‌కుమార్‌కు 347, హరివెంకటరమణకు 599, గోపాల మద్దిలేటికి 202, జయకాంత్‌కు 226, టిపి.రామన్నకు 171, మైసూరా రెడ్డికి 173, షేక్ గైబువల్లికి 544, వెన్నపూస రామకృష్ణరెడ్డికి 391, వెన్నపూస భరత్‌రెడ్డికి 130 ఓట్లు వచ్చాయి. ఈ విధంగా పలువురు ఇండిపెండెంట్ అభ్యర్థులకు 300 లోపే ఓట్లు పోలయ్యాయి.

**నేటి సాయంత్రానికి ఫలితం :** పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల శాసనమండలి స్థానానికి జరుగుతున్న ఓట్ల లెక్కింపు చాలా ఆలస్యమవుతోంది. 49 మంది అభ్యర్థులు బరిలో ఉండటంతో ఎక్కువసైజులో ఉన్న బ్యాలెట్ పేపర్‌ను ఓట్లు ఎంచడం ఎన్నికల అధికారులకు కత్తిమీద సాములా ఉంది. గురువారం ఉదయం ఓట్ల లెక్కింపు ప్రారంభమైంది. శుక్రవారం రాత్రి 8 గంటల వరకు తొలివిడత ఓట్ల లెక్కింపులో 8 రౌండ్లు పూర్తి అయ్యాయి. ఒక్కొ రౌండు ఓట్ల లెక్కింపు దాదాపు 3 గంటలు పడుతోంది. శనివారం తెల్లవారు జాము 4 గంటల సమయానికి తొలి విడత ఓట్ల లెక్కింపులో 11 రౌండ్లు పూర్తి అవుతాయి. అప్పటికి తొలి విడత ఓట్ల లెక్కింపు ప్రకారం ఎవరు గెలిచే అవకాశం లేనందున ఎలిమినేషన్ పద్ధతిలో రెండో విడత ఓట్ల లెక్కింపు జరుగుతుంది. శనివారం మధ్యాహ్నం సమయానికి పశ్చిమ రాయలసీమ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఫలితం అధికారికంగా వచ్చే అవకాశం ఉంది. ఇదిలా ఉండగా పిడిఎఫ్ అభ్యర్థులకు తెలుగుదేశం పార్టీ ఎన్నికల్లో మద్దతు ప్రకటించిన విషయం తెలిసిందే. అదే సమయంలో పిడిఎఫ్‌కు మద్దతు ప్రకటించింది. ఈ నేపథ్యంలో పిడిఎఫ్ ఓట్లు టిడిపికి బదిలీ అయినట్లు టిడిపి ఓట్లు పిడిఎఫ్‌కు బదిలీ కాలేదని అభిప్రాయం ఉంది. ఇందులో భాగంగా పిడిఎఫ్ అభ్యర్థి పోతుల నాగరాజుకు 15,254 ఓట్లు వచ్చినందున ఆ అభ్యర్థికి సంబంధించి రెండో విడత ఓట్లు లెక్కింపు చేస్తే టిడిపి అభ్యర్థికి ఎక్కువ పడే అవకాశందని, తద్వారా ఈ ఎన్నికల్లో టిడిపి అభ్యర్తి భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి గెలిచే అవకాశం ఉందని, టిడిపి వర్గాలు చెబుతున్నాయి.






ఓట్ల లెక్కింపు కేంద్రం వద్ద బిజెపి అభ్యర్థి రాఘవేంద్ర

# ఉపాధ్యాయులకు, ప్రభుత్వానికి వారదిలా పని చేస్తా..

**- ఉపాధ్యాయ ఎమ్మెల్సీ రామచంద్రారెడ్డి**



కలెక్టర్ నుంచి డిక్లరేషన్ అందుకుంటున్న ఉపాధ్యాయ ఎమ్మెల్సీ రామచంద్రారెడ్డి

**అనంతపురం సిటీ, మార్చి 17 ప్రభాతవార్త**
ప్రభుత్వ ప్రైవేట్ ఉద్యోగులకు, ప్రభుత్వానికి వారదిగా పని చేసి వారి సమస్యలపరిష్కారానికి కృషి చేస్తానని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ రామచంద్రారెడ్డి పేర్కొన్నారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా ఎంపికైన రామచంద్రారెడ్డి జిల్లా ఎన్నికల అధికారి అయిన కలెక్టర్ నుంచి ఎన్నినకల డిక్లరేషన్‌ను అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన విలేకర్లతో మాట్లాడుతూ.. ప్రభుత్వ ప్రైవేట్ పాఠశాలల ఉపాధ్యాయుల సహకారంతో తాను ఎమ్మెల్సీగా ఎన్నికయ్యానన్నారు. గత ఆరు నెలలుగా ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల ఉపాధ్యాయులతో మమేకమై ప్రభుత్వానికి, ఉపాధ్యాయులకు వారధిగా ఉండి సమస్యలు పరిష్కరిస్తానని వారిలో నమ్మకం కలిగించామన్నారు. వారికి ఇచ్చిన మాట మేరకు దశల వారీగా ఆయా సమస్యలన్నింటినీ పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. గతంలో ఎమ్మెల్సీలుగా ఉన్న వారు ఉద్యమాల పేరిట ఉపాధ్యాయులను రెచ్చగొట్టి ప్రభుత్వానికి విమర్శించడానికి పరిమితం అయ్యారని విమర్శించారు. గతంలో ఉన్న ఎమ్మెల్సీలు ఏనాడూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేయలేదన్నారు. అంతేకాకుండా రెండు సంఘాలు తమ స్వార్థం కోసం ఉద్యోగులకు, ప్రభుత్వానికి దూరం పెరిగేలా దోహదం చేశారని ఆరోపించారు. ప్రభుత్వంతో చర్చలు జరిపి వారధిగా ఉండి మీ సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తానని, తాను ఇచ్చిన హామీలను ప్రభుత్వ, ప్రైవేట్ ఉద్యోగులు విశ్వసించారన్నారు. అంతేకాకుండా దేశంలో ఎక్కడా లేని విధంగా, రాష్ట్రంలో విద్యా విధానంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆమర్పులు తీసుకొచ్చారని వేల కోట్ల రూపాయలు వెచ్చించి, పాఠశాలలను అభివృద్ధి చేశారని, ఇలాంటి ముఖ్యమంత్రి దేశంలో ఎవరూ లేరన్నారు. అయితే ఉపాధ్యాయులకు గత ఎమ్మెల్సీలు రాంగ్ గైడెన్స్ ఇచ్చి తమకు ప్రభుత్వం వ్యతిరేకమన్న భావనను తీసుకొచ్చారన్నారు. ఉపాధ్యాయుల సమస్యలన్నింటినీ పరిష్కరించడమే కాకుండా ఉపాధ్యాయులకు, ప్రభుత్వానికి సమన్వయం చేసే బాధ్యత తాను వహిస్తానని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ఆయన వెంట పలువురు ఉపాధ్యాయ సంఘాల నేతలు పాల్గొన్నారు.

# బొలేరో వాహనం, ఆటో ఢీ

**- ప్రమాదంలో ఆరుగురు మృతి**
**- నలుగురికి గాయాలు, వారిలో ఇద్దరి పరిస్థితి విషమం**



ప్రమాదంలో మృతిచెందిన వారు





ప్రమాదంలో గాయపడిన చిన్నారి

**బత్తలపల్లి, మార్చి 17 ప్రభాతవార్త**
బత్తలపల్లి ధర్మవరం రహదారిలో బొలెరో వాహనం, ఆటో ఎదురెదురుగా ఢీకొన్న ప్రమాదంలో ఆరుగురు మృతి చెందారు. ప్రమాదంలో గాయపడిన వారిని ఆర్డీటి ఆసుపత్రికి నలుగురిని తరలించారు. వారిలో చిన్నారి ఒకరు వున్నారు. బత్తలపల్లి పోలీసులు తెలిపిన వివరాల మేరకు శుక్రవారం రాత్రి బత్తలపల్లి నుండి ప్రయాణీకులతో ఆటో ధర్మవరం వెలుతోంది. ఆటో తహశీల్దార్ కార్యాలయం దాటగానే ధర్మవరం వైపు నుండి వస్తున్న బొలెరె వాహనాలు ఎదురెదురుగా ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో ఆటోలోని ఐదుగురు అక్కడికక్కడే మృతిచెందగా, మరో ఇద్దరిని ఆర్డీటి ఆసుపత్రికి 108 వాహనంలో తరలించారు. ఇద్దరి పరిస్థితి విషమంగా వున్నట్లు వైద్యులు మిగతా 2 లో

# ఉపాధ్యాయ ఎంఎల్‌సి స్థానాల్లో ఫలించిన వైసిపి వ్యూహం

**-రెండు స్థానాలు వైసిపి ఖాతాలోకే**

**అనంతపురం, మార్చి 17 ప్రభాతవార్త బ్యూరో**
రాష్ట్రంలో ఇటీవల జరిగిన రెండు ఉపాధ్యాయ ఎంఎల్‌సి స్థానం ఎన్నికల్లో వైసిపి వ్యూహం ఫలించినట్లు కనిపిస్తోంది. ఎన్నికలు జరిగిన రెండు స్థానాలను వైసిపి మద్దతు ఇచ్చిన అభ్యర్థులే విజయం సాధించడం విశేషం. తూర్పు రాయలసీమ ఉపాధ్యాయ ఎంఎల్‌సి ఎన్నికల్లో వైసిపి మద్దతు పలికిన నెల్లూరు జిల్లాకు చెందిన పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి విజయం సాధించారు. కృష్ణ, చైతన్య విద్యాసంస్థల అధినేతగా ఆయనకు పేరుంది. నెల్లూరు, ప్రకాశం, చిత్తూరు జిల్లాల్లో ప్రైవేటు విద్యాసంస్థలతో సంబంధాలు వున్నాయి. అందులో భాగంగా వైసిపి మద్దతుతో పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి పోటీ చేసి పిడిఎఫ్ అభ్యర్థి బాబురెడ్డిపై గెలుపొందారు. అదేవిధంగా పశ్చిమరాయలసీమ శాసనమండలి స్థానంలో వైసిపి మద్దతుతో పోటీ చేసిన ప్రైవేటు స్కూల్స్ రాష్ట్ర అధ్యక్షులు ఎంవి రామచంద్రారెడ్డి ఇండిపెండెంట్ అభ్యర్థి ఒంటేరు శ్రీనివాసులురెడ్డిపై 165 ఓట్ల ఆధిక్యంతో గెలుపొందారు. మొదటి ప్రాధాన్యత ఓట్ల లెక్కింపులో ఏ అభ్యర్థికి సరైన మెజార్టీ రాకపోవడంతో ఎలిమినేషన్ ప్రక్రియ చేపట్టారు. చివరికి తక్కువ ఓట్లతో వైసిపి అభ్యర్థి బయటపడ్డాడు. ఇండిపెండెంట్ అభ్యర్థిగా పోటీ చేసిన ఒంటేరు శ్రీనివాసులురెడ్డి తుదివరకు గట్టిపోటీ ఇచ్చారు. ఆయనకు వచ్చిన ఓట్లను చూస్తే పోరాడి ఓడినట్లు అయింది. పిడిఎఫ్ అభ్యర్థిగా పోటీ చేసిన కత్తి నరసింహారెడ్డి మూడవస్థానంలో నిలిచారు. ఇదిలా వుండగా ఎన్నికలు జరిగిన రెండు ఉపాధ్యాయ ఎంఎల్‌సి స్థానాల్లో వైసిపి గెలవడం విశేషం. అయితే ప్రైవేటు స్కూళ్లు, ప్రైవేటు కళాశాలల టీచర్లు, అధ్యాపకులు ప్రధానంగా ఓట్లు వేయడం ద్వారానే వైసిపి మద్దతుదారులు గెలిచారనే అభిప్రాయం వుంది. వైసిపి ప్రభుత్వంపై ప్రభుత్వ టీచర్లలో వ్యతిరేకత వుండడాన్ని దృష్టిలో వుంచుకుని వైసిపి ప్రభుత్వం ప్రైవేటు స్కూల్ టీచర్లకు ఓటు హక్కు కల్పించి వారు కూడా ఎన్నికల్లో పాల్గొనేలా చేయడంలో వైసిపి సక్సెస్ అయింది. అందుకే ఫలితాలు వచ్చాయన్న అభిప్రాయం వుంది. ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేసే టీచర్లు, ప్రధానోపాధ్యాయులు, వివిధ ఉద్యోగ సంఘాల గొడుగుల కింద వుండడం ఆయా ఉద్యోగ సంఘాలు వేర్వేరుగా పోటీ చేయడం తదితర కారణాల వల్ల ఓట్లల్లో చీలికి వచ్చి పిడిఎఫ్ అభ్యర్థి కత్తి నరసింహారెడ్డి, హెడ్‌మాస్టర్ల అసోసియేషన్, తదితర సంఘాల తరుపున పోటీచేసిన అభ్యర్థులు ఓడిపోయారనే అభిప్రాయం వుంది.

**ఫలించని రూపాయి డాక్టర్ ప్రయత్నం :**
పశ్చిమరాయలసీమ ఉపాధ్యాయ ఎంఎల్‌సి ఎన్నికల్లో ఇండిపెండెంట్ అభ్యర్థిగా బరిలో దిగిన డాక్టర్ చామల అనిల్‌వెంకటప్రసాద్‌రెడ్డి అలియాస్ రూపాయి డాక్టర్‌కు ఎన్నికల్లో దాదాపు 3210 ఓట్లు వచ్చాయి. లండన్‌లో వైద్యవృత్తి విడిచిపెట్టి సామాజిక సేవ చేయాలని ఇండియాకు వచ్చి ఉపాధ్యాయ ఎంఎల్‌సి ఎన్నికల బరిలో దిగారు. ఎన్నికల్లో గెలుపు కోసం గట్టి ప్రయత్నమే చేశాడు కానీ చివరికి ఫలితం దక్కలేదు. తొలి విడత ఓట్ల లెక్కింపులోనే వైసిపి మద్దతుదారుడు ఎంవి రామచంద్రారెడ్డికి 8,846 ఓట్లు రాగా ఇండిపెండెంట్ అభ్యర్థి ఒంటేరు శ్రీనివాసులురెడ్డికి 6,853 ఓట్లు వచ్చాయి. రూపాయి డాక్టర్‌కు 3,212 ఓట్లు రాగా, పిడిఎఫ్ అభ్యర్థి కత్తి నరసింహారెడ్డికి 4,162 ఓట్లు వచ్చాయి. హెడ్మాస్టర్ల అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు జివి నారాయణరెడ్డికి 1345 ఓట్లు వచ్చాయి. డాక్టర్ ఎస్.మాధవరావుకు 354, దాసరి రామశేషయ్యకు 187 ఓట్లు వచ్చాయి. ఇదిలా వుండగా రాష్ట్రంలో మూడు పట్టభద్రుల ఎంఎల్‌సి స్థానాలకు, రెండు ఉపాధ్యాయ ఎంఎల్‌సి స్థానాలకు ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికల్లో పట్టభద్రుల స్థానాల్లో టిడిపి హవా కొనసాగుతుండడంతో ప్రభుత్వంపై వ్యతిరేకత ఓట్ల రూపంలో కనిపిస్తోందని పరిశీలకులు భావిస్తున్నారు. ఈ ఎన్నికలు ఫలితాలు వైసిపి ప్రభుత్వానికి ఒక ముందస్తు హెచ్చరికలా వున్నాయని అభిప్రాయం వుంది. ఈ గుణపాఠం నుండి తేరుకుని వైసిపి ప్రభుత్వం దిద్దుకోకపోతే రాబోయే రోజుల్లో గడ్డుపరిస్థితులు తప్పవని పరిశీలకులు భావిస్తున్నారు.

# కౌంటింగ్ కేంద్రం వద్ద హై టెన్షన్

**- ఓట్లు తారు మారు చేస్తున్నారని వైసిపి అభ్యర్థి ఆరోపణ - ఓటమి భయంతోనేనన్న టిడిపి నేత**



విలేకర్లతో మాట్లాడుతున్న వెన్నపూస రవీంద్రారెడ్డి



విలేకర్లతో మాట్లాడుతున్న టిడిపి కడప జిల్లా అధ్యక్షులు శ్రీనివాసరెడ్డి

**అనంతపురం సిటీ, మార్చి 17 ప్రభాతవార్త**
పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రక్రియ హోరా హోరీగా కొనసాగుతోంది. గురువారం సాయంత్రం ప్రారంభించిన పట్టభద్రుల ఓట్ల లెక్కింపు శుక్రవారం కూడా కొనసాగింది. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వెన్నపూస రవీంద్రారెడ్డి, టిడిపి అభ్యర్థి రాంగోపాల్‌రెడ్డిపై స్వల్ప మెజార్టీతో కొనసాగుతున్నారు. 8 రౌండ్లు ముగిసే సమయానికి 14,049 ఓట్ల ఆధిక్యంతో వైసీపీ అభ్యర్థి ముందంజలో ఉన్నారు. అయితే 8వ రౌండ్‌లో 19వ టేబుల్‌లో వైసీపీకి చెందిన ఆరు ఓట్లను టిడిపి నేతల కట్టలలో కలిపేయడంతో వైసీపీ అభ్యర్థి అభ్యంతరం వ్యక్తం చేశారు. దీంతో ఎన్నికల అధికారి పొరపాటు అయిందని చెప్పడంతో వైసీపీ అభ్యర్థి వెన్నపూస రవీంద్రారెడ్డి ఎన్నికల సంఘానికి కౌంటింగ్ ప్రక్రియపై ఫిర్యాదు చేశారు. స్వల్ప ఓట్ల తేడాతోనే హోరాహోరీగా కౌంటింగ్ ప్రక్రియ కొనసాగుతుండటంతో ఇరు పక్షాలు ప్రతి ఓటును ప్రతిష్టాత్మకంగా తీసుకుంటున్నాయి. ఒకానొక దశలో పరిస్థితి ఉద్రిక్తం తలెత్తుతుందని భావించిన పోలీసులు ప్రత్యేక సిబ్బందిని బందోబస్తుగా ఏర్పాటు చేస్తున్నారు.

**పోలింగ్ కేంద్రమా.. టీడీపీ కార్యాలయమా..? : వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేత వెన్నపూస రవీంద్రారెడ్డి**
జెఎన్‌టియు ప్రాంగణంలో జరుగుతున్న పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల కౌంటింగ్‌లో టీడీపీ నేతలు పెద్ద ఎత్తున కౌంటింగ్ కేంద్రంలో మోహరించారని, ఇది కౌంటింగ్ కేంద్రమా.. టీడీపీ కార్యాలయమా అని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి వెన్నపూస రవీంద్రారెడ్డి మీడియా ఎదుట ఆగ్రహం వ్యక్తం చేశారు. 8వ రౌండ్‌లో 19వ టుబుల్‌లో వైఎస్ఆర్‌సిపికి పోలైన ఓట్లను టీడీపీ ఓట్లలో కలిపి వేయడంతో వైసీపీ అభ్యర్థి రవీంద్రారెడ్డి అభ్యంతరం వ్యక్తం చేశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. పోలింగ్ కేంద్రంలో సత్యసాయి జిల్లా, కడప జిల్లా టిడిపి జిల్లా అధ్యక్షులు పార్థసారధి, శ్రీనివాస్‌రెడ్డితోపాటు పలువురు టిడిపి ముఖ్య నేతలు అక్రమంగా తిష్టవేసి కౌంటింగ్ సిబ్బందిపై ఒత్తిడి తీసుకొచ్చి భయాందోళనకు గురి చేస్తున్నారని విమర్శించారు. 19వ టేబుల్‌లో 6 ఓట్లను టీడీపీలో కలిపారని, ఇదే స్థాయిలోనే ఉదయం నుంచి అనేక టేబుళ్లలో జరిగిందని ఆయన అనుమానం వ్యక్తం చేశారు. కౌంటింగ్ ప్రక్రియను నిలిపివేసి రీ కౌంటింగ్ జరపాలని రాష్ట్ర ఎన్నికల అధికారులకు ఫిర్యాదు చేసినట్లు ఆయన స్పష్టం చేశారు. టిడిపి నేతలు కౌంటింగ్ కేంద్రంలో సెల్‌ఫోన్లను పెట్టుకుంటున్నా అధికారులు పట్టించుకోక పోవడం ఏమిటని ఆయన ప్రశ్నించారు. ప్రతి కౌంటింగ్ వద్ద ఇండిపెండెంట్ పాసులు, ఇతరాత్ర పాసులు ధరించి టిడిపి ముఖ్య నేతలు కూర్చుని దౌర్జన్యం చేస్తూ ప్రజాతీర్పును అవహాస్యం చేసేలా వ్యవహరిస్తున్నారని ఆయన విమర్శించారు. కౌంటింగ్ కేంద్రంలో జరుగుతున్న టీడీఈప నేతల దౌర్జన్యాలను ఎన్నికల అధికారులకు ఫిర్యాదు చేస్తున్నానని ఆయన స్పష్టం చేశారు. తమ ఓట్లను టీడీపీ నేతల ఓట్లలో మిగతా 2 లో

02ATP27_02ATP27.qxd 17-03-2023 PM 10:50 Page 1



## వర్షానికి తడిసి ముద్దైన మిరప.. ఆందోళనలో రైతులు


తడిసి ముద్దైన మిరప

**బొమ్మనహాళ్, మార్చి 17 ప్రభాతవార్త**

మండల పరిధిలోని గోవిందవాడ, దర్గాహొన్నూరు. బొల్లనగుడ్డం, కల్లుహోళ్ల, కడవల్లితిప్ప, కృష్ణాపురం, కొనగనహళ్లి, సిద్దరాంపురం, చంద్రగిరి, కురువహళ్లి, దేవగిరి గ్రామాల్లో రైతులు పండించిన మిరప పంట కోసి పొలాల్లోనే ఆరబెట్టుకున్న సమయంలో శుక్రవారం అకాల వర్షంకు రైతులను నట్టేట ముంచిందని మిరప రైతులు తెలిపారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ.. ఒక ఎకరంకు రూ.30 నుంచి 50వేలు కౌలు చెల్లించి ఎకరాకు 2 లక్షలు పెట్టుబడులు పెట్టి 9 నెలలు కష్టపడి పండించిన పంట అకాల వర్షాలకు తడిసి ముద్దైందని వారు కన్నీరు మున్నీరయ్యారు. మండలంలో మార్కెట్‌యార్డు సౌకర్యం లేక పోవడం వలల రైతులు పండించిన పంటలను పొలాల వద్ద, ఇంటి వద్ద నిల్వ ఉంచుకుని ఆర బెట్టుకుంటున్న సమయంలో అకాల వర్షం వచ్చి మా పాలిట శాపంగా మారిందని వారు అన్నారు. తడిసిన మిరప పంట రంగు మారితే కొనుగోలు చేయడానికి వ్యాపారులు ముందుకు రారని, ఒక వేళ వ్యాపారులు ముందుకు వస్తే ధర తగినంత ఉండదని, పెట్టుబడిన పెట్టుబడులు కూడా అందవని రైతులు వాపోతున్నారు. కన్నబిడ్డల్లా పెంచి కళ్ల ముందే వర్షాలకు తడిసిన పంటను చూసి కన్నీరు మున్నీరయ్యారు. తడిసిన మిరప పంటను ప్రభుత్వం కొనుగోలు చేయాలని రైతులు డిమాండ్ చేశ్శారు.

## ఎన్నికల కౌంటింగ్ సరళిని పరిశీలించిన టీడీపీ నేతలు


ఎన్నికల సరళిపై పరిశీలిస్తున్న టిడిపి నేతలు

**కళ్యాణదుర్గం టౌన్, మార్చి 17 ప్రభాతవార్త :** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు అనంతపురం జిల్లా కేంద్రంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎ న్నికల ఫలితాల కోసం కౌంటింగ్ కేంద్రం దగ్గరలో జిల్లా అధ్యక్షులు కాలవ శ్రీనివాసులు, మాజీ మంత్రి పల్లె రగునాథరెడ్డి, ధర్మవరం టిడిపి ఇన్‌చార్జ్ పరిటాల శ్రీరామ్‌తోపాటు కళ్యాణదుర్గం నియోజకవర్గం టిడిపి ఇన్‌చార్జ్ మాదినేని ఉమా మహేశ్వర నాయుడు కౌంటింగ్ సరళిని పరిశీలించారు.

## ఘనంగా సూపర్ స్టార్ పునీతరాజ్‌కుమార్ జయంతి

**కళ్యాణదుర్గం టౌన్, మార్చి 17 ప్రభాతవార్త :**




కళ్యాణదుర్గం స్థానిక టీ సర్కిల్‌లో కన్నడ సూపర్ స్టార్ పునీతరాజ్‌కుమార్ జయంతి సందర్భం గా బెంగుళూరు బేకరీ విజయ్‌కుమార్ మిత్ర బృందం ఆధ్వర్యంలో కేకు కట్ చేసి అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో విజయ్‌కుమార్ జయన్న ఈశ్వర్ ప్రసాద్ కృష్ణ వంశీ నవీన్‌కుమార్ నాగరాజు, లోకేష్ పృధ్వి గగన్ మనోజ్ ప్రేమ్ బుడెన్‌సాబ్ ఈ కార్యక్రమంలోపాల్గొన్నారు.

## 19న ఉచిత మెగా వైద్య శిభిరం

**కుందుర్పి, మార్చి 17 ప్రభాతవార్త :** కుందర్పిలో స్థానిక ప్రభుత్వ పాఠశాలలో అంబేద్కర్ విగ్రహం పక్కన ఈ నెల 19న కళ్యాణదుర్గం రాష్ట్ర స్త్రీ, శిశుసంక్షేమ శాఖ మంత్రి ఉషాశ్రీ చరణ్, జడ్పిటిసి బి.రాధాస్వామి, కుందుర్పి గ్రామ సర్పంచు కె.మారుతేశ్వరి రామమూర్తి, వైసిపి మండల కన్వీనర్ ఎ.సత్యనారాయణ శాస్త్రిలు, ఆలూరి, నరేష్, ఎంపిపికమల నాగరాజు లు ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిభిరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

## జంబుగుంపల్లి గ్రామ దళిత వన్నురప్ప పొలంలో జామ, చింత చెట్లకు నిప్పు


అగ్నికి ఆహుతైన జామ, చింత చెట్లు

**కుందుర్పి, మార్చి 17 ప్రభాతవార్త :** జంబుగుంపల్లి గ్రామ దళిత వన్నూరప్ప పొలంలోని 70 జామ, చింత చెట్లు అగ్నికి ఆహుతి అయ్యాయి. దీంతో బాధితుడు వాపోయి పోలీసులకు ఫిర్యాదు చేశారు. సుమారు రూ.10వేల దాకా నష్టం జరిగిందని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ ఘటన శుక్రవారం మధ్యాహ్నం 3:30 గంటలకు జరిగింది. ఈ ఘటనకు అదే గ్రామానికి చెందిన వ్యక్తి అగ్గిపుల్లను చెట్టుకు పెట్టాడని అతన్ని నాపొలంలో ఉన్నట్టు కళ్లారా చూశానని ఫిర్యాదులో పేర్కొన్నారు.

## చింత చెట్టు నుంచి కిందికి పడి వ్యక్తి మృతి



**కళ్యాణదుర్గం టౌన్, మార్చి 17 ప్రభాతవార్త :** కళ్యాణదుర్గం మున్సిపల్ ముదిగల్లు గ్రామానికి చెందిన ఊరేటి మల్లేష్ (47) తండ్రి తిమ్మప్ప, బళ్లారి జిల్లాకు కూలీ పనులకు వెళ్లి చింత చెట్టు నుంచి కిందకు పడి మృతి చెందినట్లు సమాచారం. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

మృతి చెందిన ఊరేటి మల్లేష్ (ఫైల్‌ఫోటో)

## మహిళలు అన్నిరంగాల్లో రాణించాలి జడ్‌పిటీసి ప్రభావతి


కార్యక్రమంలో మాట్లాడుతున్న జడ్‌పిటీసి ప్రభావతి

**బ్రహ్మసముద్రం మార్చి 17 ప్రభాతవార్త, :**

మహిళలు అన్నిరం గాల్లో రాణించాలని జడ్‌పిటీసి ప్రభావతి అన్నారు మండల కేంద్రంలో అర్‌డీటి అధ్వర్యంలో జాతీయ మహిళా దినోత్సవం పురస్క రించుకోని అర్‌డీటి యస్‌పియల్ రామక్రిష్ణ,సీఓ రామక్రిష్ణ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంకు ముఖ్యఅతిధిగా హాజరైన జడ్‌పిటీసి ప్రభావతి మాట్లాడుతూ మహిళలకు అర్‌డీటి సంస్థ చేస్తున్న సహకారాన్ని పహిళలు సద్వినియోగం చేసుకొని అన్నిగంగాల్లో ముందుండి కుటుంభ భాధ్యతలు పంచుకొంటు మహిళలు ముందుకు సాగాలని అన్నారు.ప్రతి మహిళా తమ పిల్లల భవిశ్యత్తులు మంచి పునాదులు వేసి ఉన్నతశిఖరాలకు చేర్చాలని ప్రభుత్వం,అర్‌డీటి సంస్థ సౌజన్యంలో ముందుకు సాగుతూ అదర్శంగా నిలవాలని అన్నారు అడపిల్ల చదువు ఇంటికి వెలుగు అలాంటి అడపిల్లలను ఉన్నత చదువులు చదివించి ఉన్నత శికరాలకు చేర్చడం ప్రతితల్లి భాధ్యతగా తీసుకొని అడపిల్లలను ఉన్నతశికరాలకు చేరేలా ప్రతితల్లి కృషి చేయాలని అన్నారు.

## గుర్తుతెలియని వ్యక్తి మృతి


మృతి చెందిన వ్యక్తి

**హిందూపురం టౌన్, మార్చి 17 ప్రభాతవార్త**

పట్టణంలోని జిల్లా ప్రభుత్వాసుపత్రి ఆవరణలో శుక్రవారం గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందాడు. రోడ్డుపై వ్యక్తి విగతజీవిగా పడివుండడాన్ని గమనించిన స్థానికులు ఒకటవ పట్టణ పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు అక్కడికి చేరుకుని పరిశీలించగా అతను అప్పటికే మృతి చెంది వున్నాడు. మృతుని వద్ద ఎటువంటి ఆధారాలు లభించలేదని ఒకటవ పట్టణ సిఐ ఈరన్న తెలిపారు.

## యువగళం పాదయాత్రను జయప్రదం చేయండి

### - జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు మంజునాథ్


మాట్లాడుతున్న జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు మంజునాథ్

**గుడిబండ, మార్చి 17 ప్రభాతవార్త**

తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ బాబు యువగళం పాదయాత్రను జయప్రదం చేయాలని జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు మంజునాథ్, తెలుగుదేశం పార్టీ శ్రేణులను కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నేటి నుంచి శ్రీ సత్యసాయి జిల్లా కదిరి నియోజకవర్గంలో జరగబోయే లోకేష్ యువగళం పాదయాత్రకు జిల్లా వ్యాప్తంగా ఉన్న నియోజకవర్గ మండల తెలుగుదేశం పార్టీ కార్యవర్గ సభ్యులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

## యువగళం పాదయాత్ర పోస్టర్ల విడుదల


పోస్టర్లను విడుదల చేస్తున్న దృశ్యం

**పుట్టపర్తిటౌన్,మార్చి 17, ప్రభాతవార్త**

సత్యసాయి జిల్లాలో నారా లోకేష్ పాదయాత్ర ప్రారంభం కానున్న సందర్భంగా ఆ పార్టీ నాయకులు యువగళం పాదయాత్ర పోస్టర్లను విడుదల చేశారు. శుక్రవారం పట్టణంలోని హనుమాన్ సర్కిల్‌లో టిడిపి కార్యదర్శి సామకోటి ఆదినారాయణ ఆధ్వర్యంలో గోడపత్రికలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి యుగళం పేరుతో లోకేష్ పాదయాత్ర చేస్తున్నారన్నారు. ఈ రోజున జిల్లాలోకి ప్రవేశిస్తున్నారని, ఈ నెల 21న పుట్టపర్తి నియోజవకవర్గంలోకి ప్రవేశిస్తారన్నారు. నియోజకవర్గంలో పాదయాత్రకు సంఘీభావంగా వేల సంఖ్యలో మద్దతు ఇస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతు అధికార ప్రతినిధి కేశవనాయుడు, నియోజకవర్గం ఐటిడిపి అధ్యక్షులు కొత్తపల్లి జయప్రకాష్, నాయకులు రాజశేఖర్ యాదవ్, వెంకటరాముడు, చంద్రశేఖర్, నరేష్‌తదితరులు పాల్గొన్నారు.

## హరిత టూరిజం గెస్ట్‌హౌస్ అండ్ రెస్టారెంట్‌పై హైకోర్టు స్టే

**లేపాక్షి, మార్చి 17 ప్రభాతవార్త :**

ప్రపంచ పర్యాటక కేంద్రమైన లేపాక్షి లో వున్న ఏపిటూరిజం గెస్ట్‌హౌస్‌అండ్‌రెస్టారెంట్ ప్రైవేటుపరం చేయకూడ దంటూ ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ సూచన మేరకు హరిత గెస్ట్ హౌస్‌ను ప్రైవేటు పరం చేయకుండా హైకోర్టును ఆశ్రయించడంతో హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసిందని (హైకోర్టు స్టే) లేపాక్షి ఎంపిటిసి లలిత, మండల తెలుగుదేశంపార్టీకన్వీనర్ జయప్పతెలిపారు. ఈ సందర్భం గా ప్రపంచ ప్రసిద్ధిగాంచిన లేపాక్షి దుర్గ పాపనాశే ్వర వీరభద్రస్వామి ఆలయానికి దేశవిదేశాలనుండి ఎంతో మంది పర్యాటకులు విచ్చేసి ఇక్కడున్న శిల్పకళా సంపదను వీక్షించి హర్షం వ్య క ్తం చేస్తుంటారన్నారు. పర్యాటకుల సౌకర్యార్థం గత కొన్నిసంవత్సరాలక్రితం టూరిజంశాఖ సౌజన్యంతో లేపాక్షి లో హరిత టూరిజం గెస్ట్‌హౌస్ అండ్ రెస్టారెంట్ ఏర్పాటు చేశారు. ఇది పర్యాటకులకు ఎంతగానో ఉపయోగపడుతుంటే ఇలాంటి తరుణంలో రాష్ట్ర పర్యాటకశాఖ ప్రైవేటు వ్యక్తులకు అప్పచెప్పడానికి సన్నద్ధమవుతోందని దీనిని తీవ్రంగా ఖండించిన నాయకులు ఈ మేరకు హరిత గెస్ట్‌హౌస్‌ను ప్రైవేటు పరం చేయకుండా హైకోర్టును ఆశ్రయించారు. తమ ఫిర్యాదు మేరకు లేపాక్షి గెస్ట్ హౌస్ అండ్ రెస్టారెంట్ ప్రైవేటు పరంకు అడ్డంకిగా హైకోర్టు స్టే విధించినట్లు లలిత, జయప్పలు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రజలకు ఎలాంటి ఆటంకం కలగకుండా ప్రజల పక్షాన నిలబడతామని తెలిపారు.

## 10వ తరగతి పరీక్షలో ఉత్తమ ప్రతిభ కనబరచండి

### - ఇన్‌చార్జ్ డిఇఓ మీనాక్షి


ఎంఇఓలను ఉద్దేశించి మాట్లాడుతున్న ఇన్‌చార్జ్ డిఇఓ మీనాక్షి

**కొత్తచెరువు, మార్చి 17, ప్రభాతవార్త**

10వ తరగతి పరీక్షల సందర్భంగా నైట్ విజన్ కార్యక్రమంలో ఎంఇఓలు పాల్గొని విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించేలా కృషి చేయాలని శ్రీసత్యసాయి జిల్లా ఇన్‌చార్జ్ డిఇఓ మీనాక్షి మండల విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. శుక్రవారం మండల కేంద్రమైన కొత్తచెరువులోని బాలుర జడ్పి ఉన్నత పాఠశాల యందు జిల్లాలోని 32 మండలాలకు చెందిన మండల విద్యాశాఖ అధికారులకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పెనుకొండ డివైయు రంగస్వామి, జిల్లా పరీక్షల సహాయ సంచాలకులు ఎడి నాగరాజు, ఎడి2 రామకృష్ణలు హాజరయ్యారు. ఈ సందర్భంగా డిఇఓ మాట్లాడుతూ, ఏప్రిల్ నెలలో జరగబోయే 10వ తరగతి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని, మెరుగైన ఫలితాలు వచ్చేలా కృషి చేయాలన్నారు. జిల్లా వ్యాప్తంగా 125 పరీక్షా కేంద్రాలలో 25,881 విద్యార్థులుపరీక్షలు రాయనున్నారని, విద్యార్థులకు మౌలిక వసతులు, టేబుల్స్, ఫ్యాన్లు, లైట్లు,మంచినీరు ఉండేలా చూడాలని అధికారులను ఆదేశించారు. నైట్ విజన్ కార్యక్రమంల ఎంఇఓ, ప్రధానోపాధ్యాయులు కూడా విద్యార్థుల స్వగృహాలకు వెళ్ళి పలు సూచనలు, సలహాలు ఇవ్వాలని, జిల్లా వ్యాప్తంగా ప్రతి పాఠశాలలో మధ్యాహ్న భోజనం మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని ఎంఇఓలను ఆదేశించారు. 8వ తరగతి విద్యార్థులకు బైజ్యూస్ యాప్ వినియోగంపై ఎప్పటికప్పుడు వచ్చే సమస్యల నివృత్తి చేయాలన్నారు. పాఠశాలల్లో ఖాళీగా ఉన్న పోస్టుల వివరాలను పంపాలని, విద్యార్థులు అటెండెన్స్‌ను, ఉపాధ్యాయులు బయోమెట్రిక్ ముఖాధారిత్ అటెండెన్స్ సరిగా అమలయ్యేలా చూడాలని ఎంఇఓలను డిఇఓ కోరారు.

## వడగండ్ల వాన... నష్టపోయిన రైతులు


వడగండ్ల వానకు దెబ్బతిన్న టమోట పంట దృశ్యం

**కొత్తచెరువు, మార్చి 17, ప్రభాతవార్త**

మండల వ్యాప్తంగా పలు గ్రామాల్లో శుక్రవారం వడగండ్ల వాన కురవడంతో పలు పంట పొలాలు దెబ్బతిని రైతున్నలు తీవ్రంగా నష్టపోయారు. ఆకస్మికంగా వడగండ్ల వాన రావడంతో పాటు బలమైన ఈదురు గాలులు వీయడంతో వరితోపాటు ఉద్యానవన పంటలైన టమోట, బొప్పాయి,మామిడి తదితర పంట పొలాల్లో పంటలు దెబ్బతిన్నాయి. ఆరుగాలం శ్రమించి ఒకటి రెండు రోజుల్లో పంట కోత కోయాల్సిన తరుణంలో ఈ అకాలం వడగండ్ల వాన కారణంగా వరి రైతులు తీవ్రంగా నష్టపోవాల్సి వచ్చింది. కేశాపురం గ్రామానికి చెందినటువంటి చిన్న నారాయణ అనే రైతు మాట్లాడుతూ, శనివారం వరిపంటను కోత కోసేందు సర్వం సిద్ధం చేసుకున్నానని, అంతలోపే ఈ వడగండ్లవానతో తీవ్రంగా నష్టపోవాల్సి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. దాదాపు రెండు ఎకరాలు వడ్లన్ని రాలిపోవడంతో తీవ్ర నష్టం వాటిల్లిందని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే ఇళ్ళ వెంకటం పల్లి గ్రామంలో రైతు రవి వేసిన నాలుగు ఎకరాల టమోట పంట కూడా ధ్వంసమై తీవ్ర నష్టం వాటిల్లినట్లు రైతు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రకృతి వైపరిత్యాల పెద్ద ఎత్తున పంటలు నష్టపోయిన రైతన్నలను ప్రభుత్వం ఆదుకోవాలని పలువురు రైతులు కోరుతున్నారు.

## ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా వి.రామచంద్ర రెడ్డి విజయం పట్ల హర్షం


హర్షం వ్యక్తం చేస్తున్న వైఎస్‌ఆర్‌టిఎఫ్ నాయకులు దృశ్యం

**పుట్టపర్తిరూరల్, మార్చి 17, ప్రభాతవార్త**

వైఎస్ఆర్ టిఎఫ్ బలపరచిన పశ్చి రాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థిగా ఎం.వి.రామచంద్రారెడ్డి విజయం సాధించడం పట్ల ఆ సంఘం శ్రీసత్యసాయి జిల్లా శాఖ హర్షం వ్యక్తం చేసింది. మొదటి నుండి వైఎస్‌ఆర్‌టిఎఫ్ ఎన్రోల్‌మెంట్ మొదలుకొని ప్రచారం, పోల్మానేజ్మెంట్, వరకు చిత్తశుద్ధితో పని చేసి ఈ విజయానికి కృషి చేశారన్నారు. ఇందుకు అభినందనలు తెలియజేస్తూ రామచంద్రారెడ్డి పై నమ్మకంతో ప్రభుత్వ, ప్రైవేటు ఉపాధ్యాయలోకం ఈ విజయాన్ని అందించినందుకు ఉపాధ్యాయుల పక్షాన నిలబడి ఉత్తమ ఎమ్మెల్సీగా పేరు తెచ్చుకుంటారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కె.శ్రీనివాసులు, పి.వి.రమణారెడ్డి, భాస్కర్ రెడ్డి, జంషీద్, రఘునాథ్ రెడ్డి, పుల్లయ్య, శ్రీనివాస్ రెడ్డి, ఇంద్రప్రసాద్, శివయ్య, గంగాధర్ రెడ్డి, అంజినాయక్, శ్రీనివాసులు, సుందర్శన్ రెడ్డి, మనోహర్ రెడ్డి, రాజేష్, ప్రదీప్, నాగరాజు, చెన్నారెడ్డి, జాకీర్, జయరాం రెడ్డి, ప్రతాప్ రెడ్డి, మధుసూధన్ రెడ్డి, వెంకట్రామిరెడ్డి, భావిరెడ్డి, కేశవప్ప, సుభాష్ తదితరులు పాల్గొన్నారు.

## యువగళం పాదయాత్రలో పాల్గొన్న టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు


యువగళం పాదయాత్రలో పాల్గొన్న దృశ్యం

**అమరాపురం, మార్చి 17 ప్రభాత వార్త :** ఉమ్మడి అనంతపురం జిల్లా లో నారాలోకేష్ యువగళం పాద యాత్ర శ్రీ సత్య సాయి జిల్లాలోని కదిరి నియోజకవ ర్గానికి విచ్చేడంతో మడకశిర నియోజకవర్గానికి చెందిన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాసమూర్తిలు తరలి వెళ్లి నారాలోకేష్‌కు యువగళం పాదయాత్ర సందర్భంగా స్వాగతం పలికారు. జిల్లాలో యువగళం కార్యక్రమం విజయవంతం కావటానికి టిడిపి నాయకులు, కార్యకర్తలు అత్యధిక సంఖ్యలో తరలి రావాలని వారు తెలిపారు. గ్రామ స్థాయిలో ఉండే ప్రజా సమస్యలను అన్ని వర్గాల ప్రజలను కలుపుకోవడానికి యువగళం పేరుతో పాద యాత్ర చేస్తున్న నారాలోకేష్ పాదయాత్ర దిగ్విజయంగా పూర్తి అయి 2024 లో రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ అధికారం చేపట్టడం ఖాయమని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సత్యసాయి జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు మంజునాథ్, జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు అక్తర్, మడకశిర నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు జయకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కౌంటింగ్ కేంద్రం వద్ద హై టెన్షన్

**మొదటి పేజి తరువాయి...** కలిపిన విషయాన్ని ఎన్నికల అధికారులు కూడా అంగీకరించారని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఓటమి భయంతోనే ఆరోపణలు చేస్తున్నారన్న ప్రశ్నకు ఆయన స్పందిస్తూ ఇప్పటి వరకు తానే ముందంజలో ఉన్నానని ఆయన గుర్తు చేశారు.

**ఓటమి భయంతోనే ఆరోపణలు : టిడిపి కడప జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్‌రెడ్డి**

కౌంటింగ్ ప్రక్రియలో టిడిపి నేతలు దౌర్జన్యాలు చేస్తున్నారని వైసిపి అభ్యర్థి వెన్నపూస రవీంద్రరెడ్డి చేసిన ఆరోపణలను కడప పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు శ్రీనివాస్‌రెడ్డి ఖండించారు. రాష్ట్రంలో జరిగిన మూడు పట్టభద్రుల ఎన్నికల్లో రెండు చోట్ల టిడిపి అభ్యర్థులు విజయవం సాధించబోతున్నారని, పశ్చిమ రాయలసీమ స్థానంలో కూడా టీడీపీ విజయం సాధిస్తుందన్న భయంతోనే వైసీపీ అభ్యర్థి నిరాధార ఆరోపణలు చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు. రెండో ప్రాధాన్యత ఓట్లు టీడీపీకి అత్యధికంగా పడ్డాయని, రెండో ప్రాధాన్యత ఓట్లతో టిడిపి అభ్యర్థి విజయవం సాధించబోతున్నారని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

## బొలేరో వాహనం, ఆటో ఢీ




ప్రమాదంలో గాయపడిన వ్యక్తులు

**మొదటి పేజి తరువాయి...** తెలిపారు. అతివేగమే ప్రమాదానికి కారణమయివుంటుందని ప్రమాదస్థలంలో ఉన్న వారు


ప్రమాద స్థలంలో మృతదేహాలు పడిన దృశ్యం


ప్రమాదంలో దెబ్బతిన్న బొలెరో వాహనం


నుజ్జునుజ్జయిన ఆటో


ప్రమాదస్థలిని పరిశీలిస్తున్న ఎస్పీ రాహుల్‌దేవ్‌సింగ్

భావిస్తున్నారు. అయితే మృతిచెందిన వారిలో ఒకరు ముదిగుబ్బ మండలం నల్లాయకుంటపల్లికి చెందిన గాలి నారాయణస్వామి పోట్లమర్రి గ్రామానికి చెందిన మల్లేషు, ధర్మవరంకు చెందిన ఆటోడ్రైవర్ నరసింహలు, హాజీపీరా, గొట్లూరుకు చెందిన దాసరి ఈశ్వరయ్యగా తెలుస్తోంది. గాయపడిన వారిలో ధర్మవరంకు చెందిన రంగస్వామి, తాడిమర్రి మండలం నార్సింపల్లి గ్రామానికి చెందిన బొలెరో డ్రైవర్ నరసింహులు. మరో చిన్నారి, మరో వ్యక్తి వున్నారు. రెండు వాహనాలు ఢీకొనడంతోనే ఆటోలోని వారు రోడ్డుపై చెల్లచెదురుగా పడిపోయారు. బత్తలపల్లి పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని రోడ్డుపై వున్న మృతదేహాలను పక్కకు తొలగించారు. రోడ్డుకు అడ్డంగా వున్న వాహనాలను పక్కకు తీయించి ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాలను ధర్మవరం ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

## పావగడ-కంబదూరు తార్ రోడ్డు నిర్మాణానికి ఎమ్మెల్యే భూమి పూజ


రోడ్డ నిర్మాణానికి భూమి పూజ నిర్వహిస్తున్న ఎమ్మెల్యే

**పావగడ, మార్చి 17 ప్రభాతవార్త :**

పావగడ నుంచి కంబదూరు సరిహద్దు వరకు 9 కోట్ల 48 లక్షల రూపాయల వ్యయంతో తారు రోడ్డు నిర్మాణానికి శుక్రవారం మాజీ మంత్రి స్థానిక ఎమ్మెల్యే వెంకటరమణప్ప భూమి పూజ నిర్వహించారు. త్వరలోనే పనులు ప్రారంభించాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. ఈ సందర్భంగా పావగడ మున్సిపల్ చైర్మన్ ధనలక్ష్మి, మాజీ జడ్పి మెంబర్ హెచ్‌వి. వెంకటేష్, కౌన్సిలర్లు రాజేష్, టెంకాయల రవి, కాంగ్రెస్ పార్టీ నాయకులు శంకర్‌రెడ్డి, విశ్వనాథ్, హనుమంతరాయప్ప, నాగరాజు పాల్గొన్నారు.

03ATP17_03ATP17.qxd 17-03-2023 PM 11:22 Page 1



# ది ట్రెల్లిస్ స్కూల్‌కి జాతీయ అవార్డు

## - అనంతపురం జిల్లాకు దక్కిన అరుదైన గౌరవం




ఢిల్లీలో అవార్డు అందుకున్న ది ట్రెల్లిస్ స్కూల్ ప్రతినిధి శ్రీకాంత్ వడ్ల (అనంతపురం)



అవార్డును అందుకున్న గేట్స్ కళాశాల వ్యవస్థాపకులు

అనంతపురం, మార్చి 17 ప్రభాతవార్త బ్యూరో

కరువు నిత్య చుట్టమైన వెనుకబడిన అనంతపూర్ జిల్లాలో చదువుల్లో మాత్రం ముందు ఉందని మరో సారి రుజువైంది. దేశ రాజధాని ఢిల్లీలో జరిగిన ప్రపంచ వినియోగ దారుల హక్కుల దినోత్సవం సందర్భంగా జరిగిన సభలో నేషనల్ కన్జ్యూమర్ రైట్స్ కమిషన్ జిల్లాకు సంబంధించిన రెండు విద్యా సంస్థలకు ఉత్తమ జాతీయ అవార్డును అందజేశారు. ఇందులో జిల్లాలోని గుత్తి వద్ద గల గేట్స్ ఇంజినీరింగ్ కళాశాలకు ఉత్తమ విద్యా సంస్థ 2022 సంవత్సవానికి అవార్డు అందుకుంది. ఆ కళాశాల స్థాపకులు రఘునాథరెడ్డి ఈ అవార్డును ఢిల్లీలో అందుకున్నారు. అలాగే మరో ది ట్రెల్లిస్ స్కూల్ అనంతపురం అశోక్ నగర్ పాఠశాల ఉత్తమ విద్యా సంస్థగా 2022 సంవత్సరానికి ఈ అవార్డు అందుకుంది. ఆ పాఠశాల ప్రతినిధి శ్రీకాంత్ వడ్ల ఈ అవార్డును ఢిల్లీ సమావేశంలో అందుకున్నారు.

# సి.మునిరాజు ఆధ్వర్యంలో ఉగాది కిట్లు పంపిణీ

అమడగూరు, మార్చి 17 ప్రభాతవార్త

మండల సరిహద్దులోని బిల్లూరు, బాయిపల్లి, కొత్తూరు, గంధమారపల్లి గ్రామాల్లో బిజెపి రాష్ట్ర మాజీ అధ్య క్షులు బాగేపల్లి బిజెపి శాసనసభ అధ్య క్షులు సి.మునిరాజు ఆధ్వర్యంలో శుక్ర వారం ఉగాది కిట్లు పంపిణీ చేశారు. ఇందులో భాగంగా ప్రతి ఇంటికి పది కిలోల బియ్యం, బెల్లం, పామోలిన్, గోధుమపిండి, శనగబ్యాళ్లు తదితర వాటిని ఇంటింటికి తిరుగుతూ ఉగాది కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా టిపిఎస్ మాజీ అధ్యక్షులు బాయ పల్లి శ్రీరాములు మాట్లాడుతూ ఉగాది పండుగను పురస్కరించుకుని బాగేపల్లి నియోజకవర్గంలోని ప్రతి ఇంటికి ఉగాది కిట్లను బిజెపి పార్టీ శాసన సభ అభ్యర్థి మునిరాజప్ప అధ్యక్షతన ఈ కార్య క్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. కర్నాటక, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్‌లో ప్రసిద్ధిగాంచిన దేవాలయాల దర్శనాలకు కూడా ఉచితంగా బస్సులను ఏర్పాటు చేయడంతో పాటు భోజన వసతులు కల్పించిన ఘనత మునిరాజ ప్పకు దక్కుతుం దన్నారు. మునిరాజప్ప గెలుపుకు ప్రతి ఒక్కరు సహకరి స్తారని మార్పు వస్తేనే అభివృద్ధి వుంటుందని ఆయ న పేర్కొన్నారు.

ఈ కార్యక్రమలో బిల్లూరు గ్రామ పంచాయతీ అధ్యక్షు లు ఎస్ఎన్ మూర్తి, శివ, బాష, కెఆర్ నరసింహప్ప, శీనప్ప, ఆర్.బాబు, అనిల్, రాజేష్, బిల్లూరు సోము, గోరోల్లపల్లి సురేష్, హోటల్ సాధిక్, షమి, ఎగు వమిద్దులు శివ ప , ఉగ్రరంపల్లి సీతారాంనాయక్, శంకరప్ప, వంగార్లపల్లి మట్టప్ప, బిల్లూరు నరసింహప్ప, వెంకటశివారెడ్డి, రవినాయక్, ఈశ్వరప్ప, కొత్తూరు సురేష్, రాము, తదితర బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



ఉగాది కిట్లు పంపిణీ చేస్తున్న దృశ్యం



సి.మునిరాజు (ఫైల్‌ఫోటో)

# డ్రైడే.. ఫ్రైడే సందర్భంగా ఫీవర్ సర్వే



మురికి కాలువలను పరిశీలిస్తున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది

నంబులపూలకుంట, మార్చి 17, ప్రభాతవార్త:

డ్రైడే ఫ్రైడే సందర్భంగా మండల పరిధిలోని మర్రికొమ్మదిన్నె గ్రామంలో ఆరోగ్య విస్తరణ అధికారులు లక్ష్మీనారాయణ, రాఘవేంద్ర, ప్రాథమిక ఆరోగ్య సిబ్బంది ఆధ్వర్యంలో శుక్రవారం ఫీవర్ సర్వే నిర్వహించడం జరిగింది. నీటి తొట్టెలను, నీటితో నిలువ ఉన్న డ్రమ్ములను మురికికాలువలను పరిశీలించడం జరిగింది. మలేరియా, టైఫాయిడ్, డెంగ్యూ మొదలగు వ్యాధులు ప్రభలకుడా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో నంబులపూలకుంట ప్రాథమిక ఆరోగ్య సిబ్బంది, హెల్త్ స్టాఫ్ దేవి, సచివాలయ పోలీస్ గీతాప్రియ మరియు ఆశా కార్యకర్తలు పుష్ప పాల్గొన్నారు.

# త్రాగునీరు వృధా.... పట్టించుకోని అధికారులు



వృధాగా పోతున్న త్రాగునీరు

నంబులపూలకుంట, మార్చి 17, ప్రభాతవార్త:

మండల కేంద్రంలోని పిహెచ్స ఇ ప్రధాన రహదారి వద్ద గత 10 రోజులుగా పైపులు పగిలి త్రాగునీరు వృధాగాపోతున్నా నిద్రమత్తులో అధికారులు ఉంటున్నారని, ప్రక్కనే ఉన్న వైద్యులు కూడాపట్టించుకోకుండా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం గమనార్హం. ఆసుపత్రి ఆవరణంలో పైపులు పగలడంతో వృధాగా నీరు వెళ్తూ పారిశుధ్యం పడకేసిందని ఇలాగుంటే ఆరోగ్య సమస్యలు రావా అంటూ గ్రామస్తులు, రోగులు ప్రశ్నిస్తున్నారు.

# సామాజిక సేవలో యువత ముందుండాలి

## - ఎస్సై గోపి

ఓబుళదేవరచెరువు, మార్చి 17, ప్రభాతవార్త : యువతీ యువకులు సామాజిక సేవలో తమ వంతు ప్రాత పోషించి ముందుండాలని ఎస్సై గోపి పిలుపునిచ్చారు. మండల పరిధిలోని కొండకమర్లలో ఆ గ్రామ వాసి అబ్బు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఎస్సై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్సై గోపి మాట్లాడుతూ యువతీ యవకులు సేవా కార్యక్ర మాల్లో పాల్గొని పలువురికి ఆదర్శంగా ఉండాలన్నారు. వేసవిలో బాటసారుల దాహర్తి తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయం అన్నారు. విద్యార్థి దశ నుండే సేవాకార్యక్రమాలవైపు దృష్టి సారించి ఆదర్శంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో గ్రామస్తులు మధుసూదన్‌రెడ్డి, రమేష్‌నాయక్, బాబ్‌జాన్, శింగనమల బాబు, కిరణ్‌లు పాల్గొన్నారు.



చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎస్సై గోపి

# భారీ వర్షాలతో పంటలు నష్టపోయిన రైతులు



. దెబ్బతిన్న పంటను పరిశీలిస్తున్న ఎఒ వీరజ్యోస్న

అమడగూరు, మార్చి 17 ప్రభాతవార్త

మండలంలోని కసంద్రం, చెర్లోపల్లి, తోల్లపల్లి, తదితర గ్రామాల్లో గురువారం రాత్రి కురిసిన భారీ వడగండ్ల వర్షాలకు 20 ఎకరాల్లో మొక్కజొన్న, టమోట, మామిడి, 35 ఎకరాల్లో పొద్దుతిరుగుడు పంటలు దెబ్బతినడంతో దాదాపు లక్షలాది రూపాయలు నష్టం జరిగిందని అప్పులు చేసి పంటలు సాగుచేసుకుంటే అకాల వర్షంతో పంటలు దెబ్బతినడం బాధాకరమని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. నష్టపోయిన రైతులకు ప్రభుత్వం వెంటనే స్పందించి నష్టాన్ని ఆరా తీసి రైతులను ఆదుకోవాలని వారు కోరారు. దెబ్బతిన్న పంటలను మండల వ్యవసాయాధికారి వీరజ్యోస్న, ఎఇఒ షరీఫ్, కసంద్రం సర్పంచు శ్రీధర్‌రెడ్డిలు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో రామచంద్రారెడ్డి, వెంకటేష్, శ్రీరాములు, తదితరులు పాల్గొన్నారు.

# గర్బవతులు పౌష్టికాహారాన్ని క్రమం తప్పకుండ తీసుకోవాలి



మాట్లడుతున్న డాక్టర్ యుగందర్

బుక్కరాయసముద్రం, మార్చి 17 ప్రబాతవార్త

గర్బవతి మాత్రలతోపాటు సరైయిన పౌష్టికాహారాన్ని క్రమం తప్పకుండ తీసు కోవాలని జిల్లా మదర్ అండ్ చైల్డ్ అధికారి డాక్టర్ యుగందర్ అన్నారు. శుక్రవారం బుక్కరాయసముద్రం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహిస్తున్న గర్బవతుల క్లినిక్ ను ఆయన ఆకస్మికతనిఖీ చేశారు. ఈ సందర్బంగ వారు మాట్లడుతు గర్బవతి కాలంలో తీసుకోవల్సిన జాగ్రతలు గురించి వివరించారు. ప్రతి గర్బవతి మొదటి త్రైమాసిక తర్వాత అల్బెండజోల్ 400మి.గ్రా ఒక డోసు తీసుకోవాలన్నారు. గర్బవతులు అల్బెండజోల్ మాత్ర లు తీసుకోవడంవలన వారిలో నులిపురుగుల నివారణ కలిగి పోషకాల గ్రాహ్యతను మెరుగుపరుస్తుంది తద్వారా రక్తహీనతను నివారిస్తుందన్నారు. రోజూ ఒక ఐరన్ ఫోలిక్‌యాసిడ్ మాత్రలతో పాటు రోజుకు రెండు కాల్షియం మాత్ర లు కనీసం 6 నెలలు 180 మాత్రలు తీసుకోవాలన్నారు. ఐరన్ మాత్రల తోపా టు రోజుకు రెండు కాల్షియం మాత్రలు 6 నెలలు తీసుకోవాలన్నారు. గర్బవ తి 10నుండి 12 కిలోలు బరువు పెరగాలన్నారు. ఆసుపత్రిలో కనీసం రెండు సార్లు వైద్యపరిక్షలు చేయించుకోవాలి. అనంతరం చిప్పల చంద్రశేఖర్ తల్లిదం డ్రుల జ్ఞాపకార్థం గర్బవతులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కా ర్యక్రమంలో వారితోపాటు వైద్యాదికారి స్వాతిలక్ష్మి, సిహెచ్చఒ మోహన్‌రా వు, ల్యాబ్‌టెక్నిషన్ శ్రీనివాసులు, పిహెచ్ఎన్ చెన్నమ్మ, ఫార్మసిస్టులు మహబూబ్, సూపర్వైజర్లు, ఏఎన్ఎంలు, యంఎల్‌హెచ్‌పి, ఆశాలు తదితరులు పాల్గొన్నారు.

# పంటలు దెబ్బతిన్న రైతులకు నష్టపరిహారం చెల్లించి ప్రభుత్వం ఆదుకోవాలి




దెబ్బతిన్న అరటిపంటను పరి శీలిస్తున రైతుసంఘం నాయకులు

పుట్లూరు, మార్చి 17 ప్రభాతవార్త

అకాలవర్షాల వల్ల పంటలు దెబ్బతి న్న రైతులకు ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని ఏపి రైతు సం ఘం పుట్లూరు మండల సమితి నాయకులు శివారెడ్డి, అరటివే ముల గోపాల్, సంజీవపురం శేఖర్‌లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు అకాల వర్షాల వల్ల మండలం లోని కడవకల్లు, సంజీవపురం గ్రామా ల్లో దెబ్బతిన్న అరటి పంటను శుక్రవా రం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అకాల వర్షాల వల్ల ఉద్యానపంటలు, పండ్లతోటలు పూత, పిందె రాలడం జరిగిందన్నారు. కోత దశకు వచ్చిన అరటి పంట పూర్తిగా దెబ్బతినిందన్నారు. అరటి గెలలు నేలపాలయ్యాయన్నారు. ఎకరా కు దాదాపు 2 లక్షల రూపాయల వరకు పెట్టుబడి పెట్టారన్నారు. ఉద్యాన పనశాఖాధికారులు క్షేత్రస్థాయిలో దెబ్బతిన్న పంటలను పరిశీలించి ఎకరాకు లక్ష రూపాయల వరకు నష్టపరిహారం అందించి రైతులను ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మోటడి పుల్లారెడ్డి, వరలక్ష్మి, రామనాథ్‌రెడ్డి, అన్నయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో పాల్గొన్న జె.సి అశ్మిత్‌రెడ్డి



గ్రామస్తులతో మాట్లాడుతున్న జె.సి అశ్మిత్‌రెడ్డి

యాడికి, మార్చి 17 ప్రభాతవార్త

మండలంలోని గుడిపాడు, కుందనకోట గ్రామాల్లో శుక్రవారం తెలుగుదేశ ంపార్టీ తాడిపత్రి నియోజకవర్గం ఇన్‌చార్జ్ జె.సి అశ్మిత్‌రెడ్డి ఇంటింటికి తెలుగుదే శం కార క్రమంలో పాల్గొన్నారు. గ్రామాల్లో పర్యటించిన ఆయన ఇంటింటికి వెళ్లి వారి సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భ ంగా జె.సి అశ్మిత్‌రెడ్డి మాట్లాడుతూ ప్రజల సమస్యలు తీరాలంటే తెలు గుదేశం పార్టీని గెలిపించాలన్నారు. మద్యపానం నిషేదం చేస్తామని హామి ఇచ్చి అధికార ంలోకి వచ్చిన జగన్‌రెడ్డి ఇప్పుడు పల్లె ప్రాంతాల్లో ఎటు చూసి నా నాటుసార, బెల్ట్‌షాపుల ద్వారా మద్యం అమ్ముతు న్నారన్నారు. గ్రామాలు అభివృద్ధి చెందాలంటే తెలుగుదేశం పార్టీని గెలిపిం చాలని ఆయన కోరారు. ఈ కార్యక్ర మంలో బాలాంజనేయులు, మాజీ సర్పంచు పుల్లయ్య, మాజీ సర్పంచు కొండయ్య, నారాయణరెడ్డి, శ్రీరాములు, మండల కన్వీనర్ రుద్రమ నాయుడు, తెలుగుయువత జిల్లా అధ్యక్షులు జగన్నాథ్‌రెడ్డి, ఉపాధ్యక్షులు లోకనాథ్‌రెడ్డి, మాజీ ఎంపిపి వేలూరు రంగయ్య, టిడిపి నాయకులు పరిమి చరణ్, కులశేఖర్, రవికు మార్‌రెడ్డి, నాగమునిరెడ్డి, మాదాల అనిల్, బయప రెడ్డి, వెంకటరామిరెడ్డి, రాధాకృష్ణ, నరసింహులు, సత్య, రామచంద్రారెడ్డి, తాంద్ర విక్రమ్, ఆదినారాయణ, ప్రసాద్, బాబు, తదితరులు పాల్గొన్నారు.

# యాడికి కాలువకు సాగునీరు




యాడికి కాలువలో నీటిని పరిశీలిస్తున్న ప్రజాప్రతినిధులు

యాడికి, మార్చి 17 ప్రభాతవార్త

మండలంలోని యాడికి కుడి, ఎడమ కాలువలకు పిఎబిఆర్ కాలువ నుండి ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి సూచనల మేరకు రైతులకు సాగునీటిని అందిస్తున్నట్లు మాజీ జెడ్‌పిటిసి వెంటరామిరెడ్డి, తలారి నాగేష్‌లు తెలిపారు. యాడికి కుడి, ఎడమ కాలువలకు సాగునీరు ఎన్ని క్యూ సెక్కులు వస్తున్నా యో కాలువల స్థితిగతులను క్షేత్రస్థాయిలో వెళ్లి పరిశీలించిన అనంతరం సాగునీటి సమాచారాన్ని ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డికి తెలియచేసినట్లు వారు తెలిపారు. ప్రస్తుతం మార్చి వేసవికాలం ఈ సాగునీటి వల్ల రైతుల బోర్లలో నీరు సమృద్ధి చెంది తమ పంటలకు ఇతోదికంగా లబ్ది చేకూరుతుందని రైతులు హర్షం వ్యక్తం చేశారు. క్షేత్రస్థాయిలో పరిశీలించిన వారిలో డీలర్ రషీద్, మోటుపల్లి రవికాంత్, శివయ్య, రంగా హనుమంతరెడ్డి, మహేంద్ర, ఉలవల మధు, మాబాష, తదితరులు వున్నారు.

# హంసవాహనంపై వేంకటరమణుడు



శ్రీదేవి భూదేవి సమేత శ్రీలక్ష్మీవేంకటరమణస్వామిని హంసవాహనంపై అలంకరించిన దృశ్యం

యల్లనూరు, మార్చి 17 ప్రభాతవార్త

మండల కేంద్రంలో కోటవీధిలో వెలసిన శ్రీలక్ష్మీవేంకటరమణస్వామి ఆలయంలో స్వామివారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం స్వామివారు హంసవాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు. ఉత్సవాల్లో భాగంగా ఉదయం ఆలయంలో సా ్వమివారికి అభిషేకాలు, అర్చనలు, హోమాలు, పూర్ణాహుతి, వసంతోత్సవం తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. రాత్రి శ్రీదేవి, భూదేవి సమేత శ్రీలక్ష్మీవేంకటరమణస్వామి ఉత్సవ విగ్రహాలను వివిధ పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించి హంసవాహనంపై వుంచి మెయిన్ బజార్, కోటవీధిలో అంగరంగవైభంగా మేళతాళాల మధ్య ఊరేగింపు నిర్వహించారు. హాజరైన భక్తులకు ఆలయ నిర్వాహకులు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.

# ఆస్తిపన్ను బకాయిలపై వడ్డీ మాఫీ

తాడిపత్రిఅర్బన్, మార్చి 17 ప్రభాతవార్త

ఆస్తిపన్ను బకాయిలపై వున్న వడ్డీని మాఫీ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని మున్సిపల్‌కమీషనర్ జబ్బార్‌మియా పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం జి.ఎం.ఎస్.నెం.34 తేదీ 16.03.2023 ఉత్తర్వుల మేరకు రాష్ట్రంలోని అన్ని నగరపాలక మరియు పురపాలక సంఘాల్లో ఆస్తి మరియు ఖాళీ జాగా పన్నుల విషయంలో 2022-23 ఆర్థిక సంవత్సరం వరకు వున్న బకాయిలు మరియు 2022-23 ఆర్థిక సంవత్సరం పన్నుపై విధించిన వడ్డీని వన్‌టైమ్ మెజర్‌గా మాఫీ చేయడం జరిగిందన్నారు. అయితే పన్నులు చెల్లించాల్సిన వారు పన్ను బకాయి వున్న మొత్తాన్ని ఈ ఆర్థిక సంవత్సరంతో సహా ఒకేసారి ఈ నెల 31వతేదీలోపు చెల్లించిన యెడల ఈ వడ్డీ మినహాయింపు వర్తిస్తుందన్నారు. కావునా ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ ఆస్తి, ఖాళీ జాగా పన్నుల బకాయిలను వడ్డీ లేకుండా ఈ నెలాఖరు లోపు చెల్లించి వడ్డీ మినహాయింపు పొందడంతో పాటు పురపాలక సంఘం అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆయన కోరారు.

# ప్రమాదవశాత్తు మహిళ మృతి

యాడికి, మార్చి 17 ప్రభాతవార్త

మండలంలోని కోనఉప్పలపాడు గ్రామానికి చెందిన కుళ్లాయమ్మ అనే మహిళ శుక్రవారం ప్రమాదవశాత్తు మృతి చెందింది. కుళ్లాయమ్మ యాడికిలో భవన నిర్మాణ కార్మికురాలిగా పనిచేస్తోంది. శుక్రవారం కూడా బేల్దారి పనులు చేస్తూ వుండగా కాంక్రీట్ మిల్లర్ చక్రానికి కుళ్లాయమ్మ చీర చుట్టుకుని తీవ్రంగా గాయాలపాలైనట్లు కూలీలు తెలిపారు. ప్రథమ చికిత్స నిర్వహించిన అనంతరం తాడిపత్రి ప్రభుత్వాసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ ఆమె మృతి చెందినట్లు ఎస్ఐ గురుప్రసాద్‌రెడ్డి తెలిపారు. ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.



మృతి చెందిన కుళ్లాయమ్మ

# గుండెపోటుతో టిడిపి నాయకుడు మృతి

## - పరామర్శించిన పల్లె

ఓబుళదేవరచెరువు, మార్చి 17, ప్రభాతవార్త : మండలంలోని తుమ్మల కుంట్లపల్లికి చెందిన సీనియర్ నాయకుడు చంద్రశేఖర్‌నాయుడు (52) శుక్రవారం సాయంత్రం గుండెపోటుతో మృతి చెందాడు. నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి ఫోన్ ద్వారా చంద్రశేఖర్‌నాయుడు కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యంగా ఉండాలని అండగా ఉంటానని భరోసా ఇచ్చారు.

# అనంతపురం జిల్లాలో రాబోవు మూడు రోజుల్లో తేలికపాటి వర్షాలు

బుక్కరాయసముద్రం, మార్చి 17 ప్రబాతవార్త

అనంతపురం జిల్లాలో రాబోవు మూడు రోజుల్లో తేలికపాటి నుండి మధ్యస్థ వర్షపాతం సూచనలు కలవని ఆచార్య వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిశోదన స్థానం రేకులకుంట ప్రదాన శాస్త్రవేత్త డాక్టర్ అశోక కుమార్, సీనియర్ శాస్త్రవేత్త కెవిఎస్ సుధీర్ ఒక ప్రకటనలో తెలిపారు. గరిష్ట ఉష్ణోగ్రత 31.8.35.8 డిగ్రీల సెల్సియస్ కనిష్ట ఉష్ణోగ్రత 21,4.24.2 డిగ్రీల సెల్సియస్ నమోదు కావచ్చును. ఆగ్నేయయం నుండి నైరుతి దిశగా గాలులు గంటకు 4,0,0,8మీ వేగంతో వీచే అవకాశం ఉంది. గాలిలోతేమ ఉదయం పూట 69,84 శాతం మధ్యా హ్నాం 30,42 శాతం నమోదు అయ్యేఅవకాశం ఉందన్నారు.


**బహిరంగ ప్రకటన**

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయడం ఏమనగా MANCHALA RAMANAMMA W/o M.VENKTA RAMANA 3-96, PEDDAPADAMALA(V) TADIPATRI(M) ATP నందు నివసిస్తున్నారు. తాడిపత్రి శ్రీరామ్ సిటీ యూనియన్ లిమిటెడ్ తాడిపత్రి బ్రాంచ్ వారు వీరి ప్రాపర్టీని తనఖా పెట్టుకొని రుణం ఇస్తున్నారు. సదరు షెడ్యూలు స్థిరాస్తిపై ఎవరికైనా ఎటువంటి క్లైమ్‌లు, ఆక్షేపణలు ఉన్న ఎడల నేటి నుండి ఏడు రోజుల లోపు క్రింది చిరునామాకు సంప్రదించగలరు.

**SCHEDULE OF IMMOVABLE PROPERTY**

This Property holder Name : **M.RAMANAMMA**

**SY NO: 352-A, Total: 7.50 Cents**

The property is situates in PEDDAPADAMALA(V) with the following particulars.

**DOC NO: 7909/2022**

East: LAND OF PULICHARLA RAVIMOHAN South: Road, North: 5 site of Krishnamma gari nageswari in the same sy no.,West : Applicant 2nd item property in the same sy.no. and Pulicharla ravimohan land

C.RAMESHNATH REDDY (Advocate), TADIPATRI



**వేలము నోటీసు**

పురపాలక సంఘ కార్యాలయం హిందూపురం

తేది : 17-03-2023

ఆసక్తిగల వేలము దారులకు ఇందుమూలముగా తెలియజేయడమేమనగా హిందూపురం పురపాలక సంఘమునకు చెందిన టి.ఎస్.నం.105(నూతన కూరగాయల మార్కెట్ ప్రాంగణము) నందలి ఖాళీ ప్రదేశము (70అ X 25అ) 194.5 చ.గ. నందు శాఖాహార ఫలహార మరియు శీతల పానీయశాల తాత్కాలిక పద్ధతిలో నిర్మించి నిర్వహించుకొనుటకు నెలవారీ అద్దె చెల్లించు ప్రాతిపదికన కేటాయించుటకు హిందూపురం పురపాలక సంఘం నిర్ణయించి యున్నందున ఆసక్తిగలవారు ధరావత్తు సొమ్ము చెల్లించి వేలము నందు పాల్గొన గలరు.

| | |
|---|---|
| వేలము జరుగు ప్రదేశం | : హిందూపురం పురపాలక సంఘ కార్యాలయం |
| వేలము జరుగు తేది | : 27-03-2023 ఉ!! 09.00 గం.లు |
| ప్రారంభ ధర | : రూ.4,400/- నెల 1 కి |
| ధరావత్తు | : రూ. 10,000/- |

కమిషనర్ హిందూపురం పురపాలక సంఘం.

